❖•❖•❖ 45 ❖•❖•❖

# యేసు యొద్ద నిలువబడియుండుట

*"... అప్పుడు శిష్యులందరు ఆయనను విడిచి పారిపోయిరి" (మత్తయి 26:56).*

*"... ఆయన తల్లియు, ఆయన తల్లి సహోదరియు, క్లోపా భార్యయైన మరియయు, మగ్దలేనే మరియయు యేసు సిలువయొద్ద నిలుచుండిరి" (యోహాను 19:25).*

తోటలో కొద్దిసేపైతే ఆయన పట్టబడుననగా, వారు ఆయనను విడిచి పారిపోవుదురని యేసు తన శిష్యులకు చెప్పాడు. ఈ మాటలు చెప్పినప్పుడు ఆయన ఈ భవిష్యద్ సూచన కొరకు జెకర్యా 13:7లో గల మాటలను ఉపయోగించాడని మత్తయి చెప్పుచున్నాడు: "అప్పుడు యేసు వారిని చూచి, 'ఈ రాత్రి మీరందరు నా విషయమై అభ్యంతరపడెదరు, ఏలయనగా, గొఱ్ఱెల కాపరిని కొట్టుదును, మందలోని గొఱ్ఱెలు చెదరిపోవును' అని వ్రాయబడియున్నది గదా" అనెను (మత్తయి 26:31). అప్పుడు పేతురు, "నీ విషయమై అందరు అభ్యంతరపడినను, నేను ఎప్పుడును ఆభ్యంతరపడును" అని మొండిగా చెప్పుచూ, యేసు చెప్పిన మాటలను నమ్ముటకు నిరాకరించాడు (మత్తయి 26:33). పేతురు పలికిన ఈ సాహసోపేతమైన మాటలు విన్న మిగిలిన శిష్యులందరు కూడ అతనితో ఏకీభవిస్తూ, ఎటువంటి విషాదాంతము ఎదురైనా వారు కూడ అభ్యంతరపడరని వారి విశ్వాసనీయతను ఒక ప్రతిజ్ఞగా ప్రకటించుకొన్నారు (మత్తయి 26:35బి). ఏదిఏమైనా, వారు ఎన్ని ఆక్షేపణలు తెలిపినా ఎన్ని ప్రతిజ్ఞలు చేసినా, యేసును గూర్చిన ప్రవచనము అక్షరాలా నెరవేరినది. పట్టుకొనుటకు పరుగెత్తికొని వచ్చిన పార్టీవారితో కొద్దిసేపు కన్నెకయ్యమాడిన తరువాత ఏంజరిగిందో మత్తయి ఇలా చెప్పుచున్నాడు, "అప్పుడు శిష్యులందరు ఆయనను విడిచి పారిపోయిరి" (మత్తయి 26:56బి). ఆయనను తీర్పుల నిమిత్తము తీసికొని వెళ్లుచుండినప్పుడు ఆయన స్నేహితులెవరునూలేక యేసు ఒంటరివాడయ్యాడు.

సైనికుల కంట బడకుండా తమ్మును తాము చెట్ల చాటున లేదా అంధకారము మాటున దాచుకొని, ఎట్టకేలకు పేతురు మరియు యోహాను కయప ఇంటి యొద్ద తీర్పు జరుగుచుండిన ప్రాంగణంలోనికి నెమ్మదిగా ప్రవేశించారు. "సీమోను పేతురును మరియొక శిష్యుడును యేసు వెంబడి పోవుచుండిరి" అని యోహాను చెప్పుచున్నాడు (యోహాను 18:15ఎ). పేతురు ద్వారము నొద్ద నిలుచుండియుండుట యోహాను చూచినప్పుడు, వెళ్లి అతనిని కూడ లోనికి తీసికొని వచ్చాడు, అతడు ప్రధాన యాజకునితో కలిగియుండిన సత్సంబంధము ఆధారంగా పేతురును ప్రాంగణము లోపలికి తీసికొని వచ్చాడు (యోహాను 18:16). పేతురు మన ప్రభువైన యేసును ఎరుగనని ముమ్మారు బొంకి యేసు అతని ముఖంలోకి చూచిన ఒక్క చూపుతో హృదయములో నొచ్చుకొనిన తరువాత, అతడు అక్కడ నుండి కాళ్లకు బుద్ధి చెప్పి, పశ్చాత్తాపముతో ఏడ్చుకుంటూ అంధకారంలో కనుమరుగయ్యాడు (లూకా 22:62). అప్పటి నుండి ఆదివారం నాటి వరకు, అనగా పునరుత్థానుడైన యేసు పేతురుకు ప్రత్యక్షమయ్యేటంత వరకు పేతురు ఎక్కడ ఉండెనో ఏంచేయుచుండెనో ఆ వివరాలు మనకు

ఎక్కువ ఏమియు చెప్పబడుట లేదు (లూకా 24:34) మనకు తెలిసినంత వరకు, యేసు సిలువవేయబడుచుండిన సమయంలో సిలువకు చుట్టుప్రక్కలగాని లేక యేసు సమాధి చేయబడినప్పుడుగాని పేతురు లేడు. స్పష్టంగా, అతడు శుక్రవారం మరియు శనివారం తాను చేసిన తప్పునుబట్టి విరిగినలిగిన మనస్సుతో దుఃఖించుచు, వ్యాకులము చెందుచు భారమైన హృదయముతో బాధపడుచుండెను.

యోహానును మనము మరలా యేసు సిలువమరణము వరకు చూడము. అతడు సిలువ యొద్ద ఉండెనని సూచించుచున్నాడు, కానీ తన పేరుతోగాక, "తాను [యేసు] ప్రేమించిన శిష్యుడును" అను పదజాలంతో తన గూర్చి చెప్పుకొనుచున్నాడు (యోహాను 19:26). కాబట్టి, సిలువ చెంత యేసు శిష్యులలో ఎవరెవరుండిరో యని మనము వెదుకునప్పుడు, కొద్దిమందే – యోహాను మరియు కొందరు స్త్రీలుండిరని చూస్తాము. యోహాను వ్రాసిన సువార్త అక్కడ ఉండిన ముగ్గురు లేక నలుగురు స్త్రీలను పేర్కొనుచున్నది: "ఆయన తల్లియు, ఆయన తల్లి సహోదరియు, క్లోపా భార్యయైన మరియయు, మగ్దలేనే మరియయు ... ఉండిరి" (యోహాను 19:25బి). ఈ గుంపు సంఖ్యలో కొంచెం పెద్దదిగా ఉండినదని లూకా చెప్పుచున్నాడు. "ఆయనకు నెళవైనవారందరును, గలిలయనుండి ఆయనను వెంబడించిన స్త్రీలును దూరముగా నిలుచుండి వీటిని చూచుచుండిరి" అని లూకా చెప్పుచున్నాడు (లూకా 23:49). "కొందరు స్త్రీలు దూరమునుండి చూచుచుండిరి. వారిలో మగ్దలేనే మరియయు, చిన్న యాకోబు యోసే అనువారి తల్లియైన మరియయు, సలోమేయు ఉండిరి" అని మార్కు వ్రాయుచున్నాడు (మార్కు 15:40).

ఆయన అపొస్తలులలో ఎవరైనా అగుపించకపోతారా అని యేసు సిలువ మీద నుండి క్రిందకు చూచుచుండగా, ఆయనకు యోహాను మాత్రమే కనబడ్డాడు. "యేసు తన తల్లియు, తాను ప్రేమించిన శిష్యుడును దగ్గర నిలుచుండుట చూచి, 'అమ్మా, యిదిగో నీ కుమారుడు!' అని తన తల్లితో చెప్పెను" అని వ్రాయబడి యున్నది (యోహాను 19:26). సువార్త రచయితలు, సంపూర్తిగా మౌనం వహిస్తూ, యేసు మరణించుచుండిన సమయంలో మిగిలిన శిష్యులు ఎక్కడ ఉండిరో ఏమియు చెప్పడము లేదు. గనుక మనము ఈ వాస్తవమును ఆధారం చేసికొంటూ శిష్యులు సిలువవేయబడుచుండిన సంఘటనా స్థలమునకు రాలేదని సిద్ధాంతీకరించుచున్నాము.

విధితంగా, అక్కడ ఉండిన శిష్యులు మొదట సిలువకు దగ్గరలో నిలువబడి యుండిరి మరియు ఆ తరువాత – బహుశ భయంచేత కావొచ్చు లేదా భయంకరంగా ఉండిన ఆ అల్లరి వాతావరణాన్ని తట్టు కోలేకపోవుట వలన కావొచ్చు – వెనుకకు కొంత దూరం వెళ్లిపోయి అక్కడ నుండి తొంగి చూచుచుండిరి. వేదనతో నిండియుండిన యేసు మన నిమిత్తము బల్యర్పణ యగుచుండిన ప్రారంభంలో, ఆయనకు ఎవరైనా ఏదైనా పరిచర్య చేస్తారేమోనని ఆయన కళ్లు ఆక్కడ చేరియుండిన ప్రజలందరినీ పారజూచుచుండినవి. అయితే పదనొకండు మంది అపొస్తలులును, ఆయన సహోదరులలో ఒక్కరైనను అక్కడ కనబడనందువలన, ఆయన కళ్లు, భరించరాని బాధతో బలహీనమైనవై, యోహాను వైపు మళ్లినవి. సంక్షిప్తమైన ఒక ఆనతితో, ఆయన తన ఇహలోక చిట్టచివరి బాధ్యతను నెరవేర్చుకొన్నాడు: "తరువాత శిష్యుని చూచి, 'యిదిగో, నీ తల్లి!' అని చెప్పెను" (యోహాను 19:27ఎ).

యోహాను యేసుకు అవసరమైన సమయంలో ఆయన యొద్ద నిలువబడి యుండెను!

ఆయన స్థానంలో ఉపచారము చేసేవారెవరైనా ఉన్నారా అని యేసు అడిగినప్పుడును, యేసు పరిస్థితులలో ఆయనకు అత్యావశ్యకమై యుండిన సహాయ కరమును అందించుటకును అతడు అక్కడ అందుబాటులో ఉండెనని అతడు జ్ఞాపకం చేసికొనగలుగుట ఆ తరువాతి సంవత్సరములలో యోహానుకు ఎంతో ఆదరణకరమైన అంశమై యుండును కదా.

*యేసు ఏదైన సహాయము కొరకు అడిగిన వెంటనే ఆయనకు అందించగలుగునట్లు యేసు యొద్ద నిలువబడి ఆయనకు అందుబాటులో ఉండవలెనని యోహాను తనను తాను ఒక అధ్యాత్మిక మార్పు ద్వారా సిద్ధపర్చుకొన్నాడు.* యాకోబు మరియు యోహాను మొదట్లో "ఉరిమెడు వారు" అని పిలువబడిరి (మార్కు 3:17). ఈ ఇద్దరన్నదమ్ములు ఒకసారి యేసును తృణీకరించిన గ్రామము నాశనము చేయబడునట్లు ఆకాశము నుండి అగ్నిని రప్పించవలెనని ఆశించారు (లూకా 9:54). ఏది ఏమైనా, యేసు సహచరులుగా ఆయన సహవాసములో ఉన్నప్పుడు, అతి సాహసముగల ఈ ఇద్దరు ఆధ్యాత్మిక ఆజానుబాహులుగా ఎదిగారు. యేసు సన్నిధి వారిని రూపాంతరము చెందించినది. హతసాక్షులైన అపొస్తలులలో యాకోబు మొట్టమొదటివాడయ్యాడు (అపొస్తలుల కార్యములు 12:2), యోహాను ప్రేమ (సందేశ) అపొస్తలుడయ్యాడు.

ఉరిమెడువాడుగా నుండి యోహాను మృదువైన ప్రేమ గల అపొస్తలుడుగా అభివృద్ధిచెందుచుండగా, అమె హృదయములోనికి ఒక ఖడ్గము దూసికొనిపోనైయుండిన ఈ నిరాశామయమైన రోజున తన తల్లి గూర్చి తగు శ్రద్ధ వహించుటకు యేసు ఆహ్వానించు కృపసహితమైన హృదయమై యుండుటకు అతడు తనను తాను సిద్ధము చేసికొనుచుండెనని అతనికి తెలియదు. ఎవరును పుట్టుకతోనే దాసులు కారు; వారు రూపాంతరము చెందించు యేసు సహవాసము ద్వారా సిద్ధమౌతారు. రేపటి దినాన మనము చేయవలెనని ఆయన అడుగు పనుల కొరకు దేవుడు మనలను నమ్మకంగా సిద్ధంచేస్తుంటాడు. మన జీవితములు ఈనాడే యేసు సారూప్యములోనికి రూపాంతరము చెందింపబడునట్లు అనుమతించ సమయము వచ్చినప్పుడు మనము యేసు యొద్ద నిలువబడి సిద్ధముగా నుండుటకు ఒక మార్గమైయున్నది.

*యేసు కొరకు ఎవరూ చేయలేని పనులు మనము చేయగల సమయములు సందర్భములుండవచ్చును.* అతడు చేపట్టవలెనని యేసు యోహానును అడుగుచుండిన బాధ్యతను చేపట్టగలిగినవారు సిలువ దగ్గర యింకెవరైనా ఉండినారా? ఈ కార్యభారమును తగిన విధంగా నిర్వర్తించగలవారు ఆ సమయంలో యోహాను ఒక్కడే అక్కడ ఉండినట్లు అగుపించుచున్నది. సమ్మేళనమై యుండిన ఆ నాటి సంఘటనలు మరియు పరిస్థితులు సందర్భములో, యేసు తల్లికి తగిన సంరక్షణ నిచ్చుటకు యోహానును అడుగవలసిన గడియ వచ్చింది. యేసుకు యోహాను అందించిన సమయానుసార సహాయమును యింకెవరునూ సమకూర్చలేకపోయి యుందురు.

ఇది మనకు కూడా వర్తిస్తుంది. ప్రతి ఒక్కరు ప్రభావమను ఒక వలయములో ఉన్నారనియు, ఆ వలయంలో అతడు మాత్రమే ఏదైన ఒక గొప్ప తేడాను చూపగలడనియు అనుకొంటారు. ఆ వలయంలో ఉన్నవారిపై అదే ప్రభావమును యింకెవరైనను చూపించలేరు. రోజులు దొర్లిపోవుచుండుకొలది, చేయుటకు మనము మాత్రమే చేయగల పనులు, చేయవలసిన ఉపచారములు, పూర్తిచేయబడాల్సిన పనులున్న వివిధ రంగాల్లోకి ప్రవేశిస్తుంటాము.

యోహాను అందుబాటులో నిలువబడియుండెను; ఆయన సరైన స్థలములో నిలువబడి యుండెను. ఆయన సరైన స్థలములో సరైన సమయములో నిలువబడియుండెను. ఆయన సరైన స్థలములో సరైన సమయంలో సరైన హృదయంతో నిలువబడి యుండెను. అతడు అక్కడ ఉండి ఆయనకు సహాయము చేయునట్లు యేసుకు ఎవరో ఒకరు అవసరమైన వెంటనే తన కర్తవ్యమును నిర్వర్తించుటకు సిద్ధంగా ఉండెను. మన విషయం కూడా ఇలాగే ఉంటుందని చెప్పుకొనవచ్చునా?

*దేవుడు తన గొప్ప రక్షణ ప్రణాళికను రూపొందించునప్పుడు, ఆయనకు సహాయకరముగా ఉండునట్లు మనుష్యులు అవసరమౌతారు.* ఆయన తన తల్లి గూర్చి తగు శ్రద్ధ వహించునట్లు సిలువ మీదనుండి దిగిరాలేకపోయాడు. "వీడు ఇతరులను రక్షించెను; తన్ను తానే రక్షించుకొనలేడు. ఇశ్రాయేలు రాజుగదా; యిప్పుడు సిలువమీదనుండి దిగినయెడల, వాని నమ్ముదుము" (మత్తయి 27:42) అని ద్వేషపూరితమైన అపహాస్యముతో పలుకుచు ఆయన తన సిలువను తన శక్తిని ప్రదర్శించు ఒక విన్యాసముగా ఉండునట్లు క్రూరమైన అల్లరి మూక ఆయనను బలవంతము చేసింది. ఏదిఏమైనా, ఆయన సిలువ మీద ఉండుటయే ఆయన లోకమునకు రక్షణనిచ్చుటకు ఉండిన ఒకే ఒక మార్గమై యుండినది. సిలువ యొద్ద ఆయనకు బదులుగా మరొకరెవరో అక్కడి వివరములను సమాళించవలసి యుండెను. ఏలయనగా, ఆయన విమోచనా కార్య సఫలీకృతమునకు ఆయన హృదయము మరియు ఆయన జీవితము సంపూర్తిగా కావలసియుండెను. గనుక యోహాను ఆయన స్థానములో ఉంటూ తన తల్లి గూర్చి తగు శ్రద్ధ వహించవలెనని అతనిని అడిగాడు.

ఆయన ఒకప్పుడు ఉన్న విధంగానే ఇప్పుడు యేసు ఇహలోకంలో ఉండజాలడు. ఆయన తండ్రి సింహాసనము యెదుట మధ్యవర్తిత్వము వహించవలసిన కార్యభారము ఆయన మీద మోపబడి యున్నది. ఆయన మన కొరకు విజ్ఞాపన చేయుటకు తన ప్రజల "యొద్ద" నిలువబడియున్నాడు. "ఎవడైనను పాపము చేసిన యెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రియొద్ద మనకున్నాడు" అని యోహాను వ్రాయుచున్నాడు (1 యోహాను 2:2). ఆయన తన ఇహలోక పరిచర్యను తన ప్రజల చేతుల్లో పెట్టి వెళ్లాడు. మనము ఈ లోకములో ఆయన సంఘముగా, ఆయన ఆధ్యాత్మిక శరీరముగాను, ఆయన హస్తములు మరియు పాదములుగాను ఉండవలెనని ఆయన మనలను కోరుచున్నాడు. మనము ఈ లోకములో ఆయన ప్రభావమును మహత్యము గావించుచు ఆయన పనులు చేయుటకు ఆయన మనకు బాధ్యతనప్పగించాడు. ఆయన తన మహోన్నతమైన సింహాసనము పై నుండి క్రిందికి మన వైపు చూస్తూ, "ఇదిగో, నీ తల్లి!" అని చెప్పియున్నాడు. అనగా, "మీ యెదుటనున్న కార్యభారమును చూడండి. నేను మీకిచ్చిన ప్రేషణను గుర్తించండి!" అని చెప్పాడు. ఇంతేగాక, "నేనిప్పుడున్న స్థలము నుండి నేను క్రిందికి రాలేను గనుక, మీరు నాకు సహాయము చేయవలెనని నేను మిమ్ములను అడుగవలసి యున్నది. నేను కార్యభారమును మీ చేతుల్లో పెట్టుచున్నాను" అని కూడా చెప్పాడు.

మనము యేసు యొద్ద నిలువబడి యుండుట మన అత్యున్నతమైన ఆశయమై యుండవలెను. ఉపచారము చేయుటకు సిద్ధంగా ఉండుటలో గల అంగమును ఆనందమును మనము యోహానులో, ఈ తరుణము నిమిత్తము తనను తాను సిద్ధపర్చుకొనిన యోహానులో చూశాము. ఆయన తన రక్షకునికి ఆయన మరణించుచుండిన క్షణములలో, ఆయన

చేయవలెనని యేసు అడిగే ఏమైనను చేయుటకు సిద్ధంగాను ఇష్టపడుచుండినవానిగాను అతి సమీపంగా నిలువబడి యుండెను. ఆ గంభీరమైన క్షణము రాగానే, యేసు కొరకు ఆయన చేయగలిగినది చేశాడు. లోకములో ఆయన పనిని కొనసాగించుటకు యేసుకు ఎవరో ఒకరు అవసరమైనప్పుడు ఆయన యేసు యొద్ద నిలువబడియుండిన అపొస్తలుడుగా నిరంతరము ప్రసిద్ధమైనవాడై చిరస్మరణీయుడై నిలిచియుండును. మనము కూడా యోహాను అడుగుజాడల్లో నడుచుకొందుము.

❖◆❖◆❖

*స్పెయిన్ దేశంలోని అవీలా పట్టణమునకు చెందిన తెరీసా (1515–82), యేసును సేవించుటకు మనము కూడ అందుబాటులో ఉందునట్లు మన కొరకు కొన్ని కారణములను మరియు కొన్ని విధానములను అతి సుందరంగా వ్యక్తము చేసినది:*

నీ శరీరముగాక క్రీస్తు కొరకు వేరు శరీరము లేదు,
*నీ చేతులు, కాళ్లు గాక పుడమిపై వేరే లేవు,*
*నీ కళ్లతోనే మేలు చేయుటకు ఆయన నడుచును,*
*నీ చేతులతోనే లోకమంతటిని దీవించును,*
*నీ చేతులే, నీ కాళ్లే,*
*నీ కళ్లే, నీవే ఆయన శరీరము.*
*నీ శరీరముగాక ఇప్పుడు క్రీస్తు కొరకు వేరు శరీరము లేదు,*
*నీ చేతులు, కాళ్లుగాక వేరే లేవు,*
*నీ కళలోనే ఈ లోకము ఆయన జాలిని చూచును.*
*నీ శరీరముగా ఇప్పుడు క్రీస్తు కొరకు వేరు శరీరము లేదు.*